
TGTEL 26/A4521


# నేటి తరం

తెలుగు దినపత్రిక — అన్ని వాస్తవాలే




మంగళవారం సెప్టెంబర్ 22,2026 | సంపుటి :04 | సంచిక : 62 | Hyderabad,,karimnagar,khammam,Nalgonda,Nizamabad, Warangal,Mahabubnagar,Rangareddy,Medak,Adilabad | సంపాదకులు : బొమ్మ అమరేందర్ | పేజీలు : 08 | వెల-6- | Follow : | www.netitharam.com

# అదృష్టం, దురదృష్టం మధ్యలో దానం!?




**కలిసొచ్చిన** కాలాన్ని కాళ్లదన్నుకోవడం దానం నాగేందర్‌కు అలవాటే అనే ఆయన రాజకీయం జీవితం చూస్తే అర్థమౌతోంది. తన స్వయం కృతాపరాధంలో వచ్చిన అవకాశాలను చెడగొట్టుకున్నారు. పదవులు వదులుకున్నారు. ఓటమి పాలయ్యారు. మళ్లీ గెలిచారు. అయినా నిలుపుకోవడంలో విఫలౌతున్నారు. జనం గెలిపించినా, నిలుపుకోలేకపోయారు. ఎన్నికలంటే దానం నాగేందర్‌కు విశ్వాసమా? అతి విశ్వాసమా?? అనేది ఆసారి ఖైరతాబాద్ నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే ఫలితాన్ని బట్టి తేలుతుంది. ఎన్నికల సమరం ఎంత ఇష్టమున్నా , మునుగుతున్నా ఆలోచన లేని పనులు చేయడం కూడా దానం నాగేందర్‌కు అలవాటే అన్నట్లు వుంది. ఆయనకు వచ్చిన అవకాశాలు, వదలుకున్న అవకాశాల గురించి చెప్పుకుంటే పార్టీలో ఆయనకు ఆది నుంచి మంచి స్థానమే లభించింది. ఊహించని రీతిలో 1994లోనే ఆయన ఎమ్మెల్యే అవకాశం వచ్చింది. కాంగ్రెస్‌పార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కొన్న

- దానం ఎంత అదృష్టవంతుడో అంతే దురదృష్ట వంతుడు?
- గెలిచినట్లే గెలిచి, పదవులు పోగొట్టుకుంటారు.
- తనను తాను నమ్ముకోకుండా ఇతర నాయకుల మీద ఆదారపడుతుంటారు.
- పదవుల కోసం పెట్టుకునే అత్యాశలో ఓడిపోతుంటారు.
- స్వయం కృతాపరాథంతో నిండా మునిగిపోతుంటారు.
- సుప్రింకోర్టుకు వెళ్లనని ముందు చెప్పారు.
- పోరాడంత తనకు కొత్త కాదని దానం అన్నారు.
- సుప్రింకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ వేశారు.
- హైకోర్టు తీర్పును సుప్రింకోర్టు సమర్థిస్తే పదవి పోయినట్లు?
- ఆరు నెలల్లో మళ్లీ ఉప ఎన్నిక వచ్చినట్లే?
- సుప్రింకోర్టు కొంత కాలం విచారణ చేపట్టి, హైకోర్టు తీర్పు కొట్టేస్తే అదృష్ట వంతుడు.
- లేకుంటే ఎన్నికల రాజకీయాలకు ఆయన దూరమైనట్లే అని రాజకీయం పండితులు అంటున్నారు.




సమయంలోనే ఆయన గెలిచారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన హేమా హేమీలు ఓడిపోయినా దానం లాంటి కొత్త నాయకుడు గెలిచారు. 1994లో తెలుదేశం పార్టీ ప్రభంజనంలో ఎంతో మంది కొట్టుకుపోయారు. ఆ సమయంలో తెలంగాణ నుంచే ఎక్కువ మంది కాంగ్రెస్ నాయకులు గెలిచారు. ఆంధ్రా నుంచి కాంగ్రెస్ నాయకులు ఓటమి పాలయ్యారు. ఆ సమయంలో దానం నాగేందర్ గెలుపుకు ఆయన వ్యక్తిగత రాజకీయంతో పాటు అప్పటి పిజేఆర్ దగ్గరుండి చేసిన ప్రచారం కూడా తోడైంది. మొదటిసారి దానం శాసనసభలో అడుగు పెట్టారు. రెండోసారి కూడా దానం నాగేందర్1999లో ఆసీఫ్ నగర్ నుంచి గెలిచారు. కాని దానం నాగేందర్‌ను రాజకీయ మెట్లు ఎక్కించిన పిజేఆర్ తొలిసారి ఖైరతాబాద్ నుంచి ఓటిపోయారు. అందుకు అప్పట్లో అనేక లెక్కలు చెప్పుకునేవారు. అనేక కారణాలు మీడియాలో వచ్చేవి. అవి నిజమో! కాదో కాని ఆ ఒక్క ఓటమితో పిజేఆర్ రాజకీయంగా వెనుకబడిపోయారు. దానం నాగేందర్ ఒక అడుగు ముందుకు వచ్చారు. కాని ఆ సంతోషం చాలా రోజులు నిలవలేదు. 2004 ఎన్నికల్లో అప్పటికే రెండుసార్లు గెలిచిన దానంకు పార్టీ మొండి చేయి చూపింది. అందుకు కూడా కారణాలు అనేకం వున్నాయి. వాటిని పసిగట్టకుండా, దానం నాగేందర్ నమ్మాల్సిన వాళ్లను నమ్మకుండా, నమ్మలేని వాళ్లను నమ్మి మోసపోయారని కూడా చెప్పుకునేవారు. రాజకీయంగా మెట్లు వేసిన వాళ్లను దానం కాదనుకొని, వైఎస్ వెంట నడిచారని కూడా అంటారు. అయినా ఆయన కూడా దానంకు టికెట్ ఇప్పించపోయినా, స్వామి భక్తి వైఎస్‌మీద చూపించారని అంటుంటారు. 2004లో కాంగ్రెస్ టికెట్ ఇవ్వలేదు. తెలుగుదేశం పార్టీలోకి వెళ్లిన వెంటనే నామినేషన్ దాఖలుకు చివరి రోజున టికెట్ చంద్రబాబు టికెట్ ఇచ్చారు. దానం గెలిచారు. కాని ఆయన ఆ అదృష్టాన్ని ఆ వెంటనే కాళ్ల దన్నుకున్నాడు. గెలిచిన కొద్ది గంటల్లోనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. కోరి కోరి ఉప ఎన్నిక తెచ్చుకున్నారు. ఆ కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో తన గెలుపు నల్లేరు మీద నడకే అవుతుందనుకున్నారు. అతి విశ్వాసం కొంప ముంచుతుందని ఊహించలేకేపోయారు. కాంగ్రెస్‌గాలి వీచినా ఆసిఫ్ నగర్‌లో టిడిపి అభ్యర్థిగా దానం గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్ధి ఓడిపోయారు. రాజీనామ చేసి మళ్లీ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తే గెలుస్తానని అనుకున్నాడు. కాని జనం ఇచ్చిన తీర్పుతో గెలిచిన చోటే ఓడిపోయారు. దానంను ఓగించి ఇంట్లో కూర్చోబెట్టారు. అయితే వైఎస్‌కు సాన్నిహిత్యంగా మెలుతూ వచ్చారు. ఆఖరుకు హైదారాబాద్‌మేయర్ అయ్యారు. అయితే 2004లో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా వున్న పిజేఆర్ గుండెపోటుతో మరణించారు. ఆయన స్థానంలో పిజేఆర్ కుమారుడు విష్ణు వర్ధన్‌రెడ్డి పోటీ చేసి గెలిచారు. 1998 దేశ మంతా డిలిమిటేషన్ అయ్యింది. దాంతో ఖైరతాబాద్ నియోజకవర్గం రెండు నియోజకవర్గాలయ్యాయి. అప్పటి ఖైరతాబాద్ ఉమ్మడి రాష్ట్రంలోనే అతి పెద్ద అసెంబ్లీనియోజకవర్గంగా వుండేది. అది రెండు కావడంతో పిజేఆర్ కొడుకు జూబ్లీపిల్స్‌ను ఎంచుకున్నారు. దాంతో దానం నాగేందర్‌కు ఖైరతాబాద్ మళ్లీ వరంగా అందింది. మళ్లీ అదృష్టం తొంగి చూసింది. ఆ 2009 ఎన్నికల్లో గెలిచారు. వైఎస్ క్యాబినేట్‌లో మంత్రి అయ్యారు. వైఎస్ మరణం తర్వాత కూడా మంత్రిగా పనిచేశారు. కాని తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా పని చేశారు. హైదరాబాద్‌ను యూటి చేయాలని శ్రీ కృష్ణ కమిటీకి ఉత్తరం రాశారు. తెలంగాణ నుంచి ఏకంగా హైదరాబాద్ వేరు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉమ్మడి రాష్ట్రంగానే వుండాలని కోరారు. ఒక దశలో తెలంగాణ ఉద్యమ కారుల మీద లాఠీ ఎత్తారు. దాంతో దాదా దానం అని తెల్లారి పేపర్లలో హెడ్ లైన్స్ అయ్యారు. తెలంగాణ వచ్చింది. కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. బిఆర్‌ఎస్‌లో చేరారు. 2018 ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నుంచి గెలిచారు. 2023లో మళ్లీ బిఆర్‌ఎస్ నుంచి ఎమ్మెల్యే అయ్యారు. కాని బిఆర్‌ఎస్ అధికారంలోకి రాలేదు. డిసెంబర్ 2023లో ఎమ్మెల్యే అయిన దానం నాగేందర్ 2024 మార్చిలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ నుంచి ఎంపిగా పోటీ చేశారు. ఓడిపోయారు. ఎన్నికల నయమాళిని ఉల్లంఘించారు. కాంగ్రెస్‌లో మళ్లీ మంత్రి అవుతాననే నమ్మకంతో ఆయన ధైర్యంగా పోటీ చేశారు. కాని ఓడిపోయిన నాటినుంచి దానం నుంచి కాంగ్రెస్ పట్టించుకోవడం మానేసింది. దాంతో కొన్ని సార్లు తన అసంతృప్తిని భహిరంగంగానే దానం వ్యక్తం చేశారు. హైడ్రా విషయంలో ఒక దశంలో కీలక వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. తన పదవి పోవడం ఖాయమని తెలిసిన దానం కాంగ్రెస్ గూటికి చేరుకున్నా బిఆర్‌ఎస్‌ను ఓ కన్నుతో చూస్తూనే వున్నారు. బిఆర్‌ఎస్ వెళ్లే దారి కరువైంది. ఇంతో హైకోర్టు తీర్పుతో వేటు పడింది. ఇలా అదృష్టాన్ని కాళ్ల దన్నుకోవడం, మళ్లీ పదవులు వెతుక్కొవడం దానంకు అలవాటుగా మారింది. సుప్రింకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటీషన్ వల్ల దానంపదవి నిలబడుతుందా? లేదా? అనేది తేలాల్సి వుంది. ఏం జరుగుతుందో చూద్దాం!!

## ఉష్ణోగ్రతలు

| | కనిష్ఠ | గరిష్ఠ |
|---|---|---|
| Hyderabad | ~24 °C | ~33°C |
| Warangal | ~22 °C | ~33 °C |
| Karimnagar | ~24 °C | ~34 °C |
| Rangareddy | ~23 °C | ~33 °C |
| Khammam | ~21 °C | ~34 °C |
| Mahabubnagar | ~23 °C | ~33 °C |
| Nalgonda | ~24 °C | ~35 °C |
| Nizamabad | ~26 °C | ~33 °C |

## కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ నెక్ / రిటైల్-

| | Hyderabad | warangal |
|---|---|---|
| Per piece: ₹ | 5.40 | 5.40 |
| Per 100 pieces: ₹ | 540 | 540 |
| Per dozen: ₹ | 64.80 | 64.80 |

# ఎన్నికలు జరగని 58 గ్రామపంచాయతీలకు గుడ్‌న్యూస్..

## మంత్రి సీతక్క చొరవతో రూ.33 కోట్లు నిధులు విడుదల...



తెలంగాణలో ఎన్నికలు జరగని 58 గ్రామ పంచాయితీలకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. కోర్టు కేసులు, ఇతర కారణాలతో ఎన్నికలు జరగని గ్రామ పంచాయితీలకు అండగా నిలిచింది రాష్ట్ర ప్రభుత్వం. ఎన్నికలు జరగలేదన్న కారణంతో కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయిన క్రమంలో కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఎన్నికలు జరగని 58 గ్రామ పంచాయితీలకు రాష్ట్ర నిధులు విడుదల చేశారు. ప్రపంచపటాలు పరిశీలించండి గ్రామ పంచాయితీలు నష్టపోకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 58 గ్రామపంచాయతీలకు రూ.33.62 కోట్ల నిధులు విడుదల చేసింది ప్రభుత్వం.ఈమేరకు ఆయా గ్రామపంచాయతీల ఖాతాల్లో నిధులు జమ చేసింది ప్రభుత్వం. ఎన్నికలు జరగలేదని గ్రామాల అభివృద్ధి ఆగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు మంత్రి సీతక్క. కేంద్ర నిధులు రాకపోయినా.. గ్రామాల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిధులను ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, మరియు ఇతర అత్యవసర సమగ్ర అభివృద్ధి పనుల కోసం వినియోగించనున్నారు.ఎన్నికలు జరగకపోయినా గ్రామాల ప్రగతి కుంటుపడకూడదనే ఉద్దేశంతో మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ నిధులు విడుదల చేయించడంపై ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రూ.813 కోట్లు

## వెంటనే రైతులకు చెల్లించాలి

- » నిధుల జాప్యంపై మంత్రి ఉత్తమ్ అసంతృప్తి
- » భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పరిహారం వేగవంతం చేయాలి
- » కలెక్టర్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలి
- » నిధులు ఖర్చు చేయకపోతే ప్రభుత్వానికి తిరిగి పంపాలి
- » 2026లో భూసేకరణకు రూ.6 వేల కోట్లు
- » రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి
- » పరిహారం ఆలస్యమైతే నిబంధనల ప్రకారం వడ్డీ
- » పెండ్లిపాక రిజర్వాయర్ భూసేకరణ అత్యవసరంగా పూర్తి చేయాలి
- » ప్రాజెక్టుల భూసేకరణకు నిర్దిష్ట గడువులు పెట్టాలి


3లో..

**హైదరాబాద్:**
భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు ఇప్పటికే విడుదల చేసిన రూ. 813 కోట్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణ పనులు, పరిహారం చెల్లింపుల పురోగతిపై సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు.
ఈ పరిస్థితిపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు విడుదలైన తరువాత అవి తప్పనిసరిగా భూములు కోల్పోయిన రైతులకు చేరాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని రైతులతో సంప్రదింపులు జరపడంతోపాటు అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. "ప్రభుత్వం విడుదల చేసిన డబ్బు భూములు కోల్పోయిన రైతులకు చేరాల్సిందే. ఏదైనా వాస్తవమైన కారణంతో చెల్లించడం సాధ్యం కాకపోతే, అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేసి నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపాలి. అంతేగానీ, నెలల తరబడి ఖాతాల్లో నిరుపయోగంగా ఉంచడానికి వీల్లేదు" అని మంత్రి స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ అనుమతులకు సంబంధించిన అవసరాల కోసం 2026లో రూ.6 వేల కోట్లు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ప్రాధాన్య ప్రాజెక్టుల పనులు నిధుల కొరతతో ఆలస్యం కాకూడదన్న ఉద్దేశంతోనే ఈ మొత్తాన్ని నీటిపారుదల శాఖ సాధారణ బడ్జెట్‌కు అదనంగా సమకూరుస్తున్నట్లు తెలిపారు.

**రైతుల పట్ల మానవీయంగా వ్యవహరించాలి**

భూములు కోల్పోతున్న రైతుల పట్ల అధికారులు న్యాయబద్ధంగా, మానవీయంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు.

# సింగరేణి స్థలాల్లో నివాసితులకు పట్టాలు

- ◆ భట్టి ఆదేశాలతో పట్టాల ప్రక్రియకు శ్రీకారం
- ◆ గోదావరిఖని, మంచిర్యాల, మందమర్రి ప్రాంతాలకు వర్తింపు
- ◆ కొత్తగూడెం, ఇల్లెందు వాసులకూ పట్టాలు
- ◆ స్థిర నివాసం ఉన్నవారికి భూ హక్కులు
- ◆ మిగిలిన స్థలాలపై కమిటీ ఏర్పాటు
- ◆ క్రమబద్ధీకరణ అనంతరం పట్టాల పంపిణీ


3లో..

**మంథని,**
గోదావరిఖని, మంచిర్యాల, మందమర్రి, ఖమ్మం జిల్లా కొత్తగూడెం, ఇల్లెందు ప్రాంతాలకు సంబంధించి సింగరేణి స్థలాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.



## అక్టోబర్ 20 నుంచి అమల్లోకి భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ: గోయల్

దిల్లీ:
భారత్- న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) అక్టోబర్ 20 నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఇది ఇరుదేశాల మధ్య పెట్టుబడులు, వ్యాపార సంబంధాలు మెరుగుపడేందుకు దోహదం చేస్తుందన్నారు.

# ఓటరు జాబితాలో పేరు అంశం.. సోనియా గాంధీకి మళ్లీ చిక్కులు

- ▪ 1980లో ఓటరుగా నమోదయ్యారన్న ఆరోపణలు
- ▪ పౌరసత్వం కంటే ముందే ఓటరుగా నమోదు?
- ▪ మేజిస్ట్రేట్ కోర్టు తీర్పును పక్కనబెట్టిన ఢిల్లీ కోర్టు
- ▪ సోనియా పౌరసత్వ అంశంపై దర్యాప్తునకు మార్గం
- ▪ ఉత్తర్వులో పలు లోపాలున్నాయన్న ప్రత్యేక న్యాయమూర్తి
- ▪ తదుపరి విచారణ సెప్టెంబర్ 29న


3లో..

ఓటరు జాబితాలో పేరు అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ కి మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ.. గతేడాది కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఈ వ్యవహారంలో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. ఆ పిటిషన్‌ను మేజిస్ట్రియల్ కోర్టు తిరస్కరించింది.

3 లో



## విజయ్‌పై ఎన్నో సందేహాలున్నాయి: ప్రకాశ్ రాజ్

- ▪ 120 రోజులకే ప్రభుత్వ పనితీరుపై అంచనా వద్దు
- ▪ విజయ్ ప్రభుత్వానికి కనీసం ఏడాది సమయం ఇవ్వాలి
- ▪ మొదటి బడ్జెట్ వరకు వేచి చూస్తా
- ▪ ఏడాది తర్వాత పనితీరుపై ప్రశ్నిస్తా
- ▪ విజయ్ ఓటేసిన వారికే కాదు.. అందరికీ సీఎం
- ▪ లండన్ పర్యటనలో అజిత్‌ను కలవడంలో తప్పులేదు

# సిట్టింగ్ విచారణకు సవాల్ విసిరాం

- » సీఎం రేవంత్ ఎందుకు స్పందించలేదు?
- » ఆరోపణలపై సీఎం క్షమాపణ చెప్పాలి
- » సిరిసిల్ల ప్రజలకు రేవంత్ ముఖం ఎలా చూపిస్తారు?
- » కాంగ్రెస్ నేతల డ్రామాలు ఆపాలి
- » అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసింది
- » రాజన్నను దర్శించుకుని పాప ప్రక్షాళన చేసుకోవాలి: కేటీఆర్


3లో..

తమ ఆస్తులపై చేస్తున్న ఆరోపణలకు సిట్టింగ్ విచారణకు సవాల్ విసిరామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయినప్పటికీ సీఎం రేవంత్ ఇప్పటి వరకూ స్పందించలేదని తెలిపారు.

# జూరాల ఆయకట్టుకు నీళ్లివ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం

- » అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదు?
- » రిజర్వాయర్లు కట్టకపోవడంతో నీటి నిల్వకు ఇబ్బంది
- » కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 43 శాతానికి పెరిగింది
- » నీటి కేటాయింపుల్లో రాజీపడేది లేదు
- » గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రూ.నిధులు
- » ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీళ్లు వస్తాయని ఆశ
- » వచ్చే సీజన్‌లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు


3లో

**జూరాల:**
జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాలలో ఆయన ఈమేరకు మాట్లాడారు.

## ప్రతి నియోజకవర్గంలో
# లక్ష ఇళ్లు: పొంగులేటి

- ▪ అర్హులందరికీ ఇళ్లు వచ్చే వరకు పథకం కొనసాగింపు
- ▪ ఖరీదైన ప్రాంతాల్లో ఇందిరమ్మ టవర్లు నిర్మాణం
- ▪ వచ్చే నెల రోజుల్లో అన్ని నియోజకవర్గాల్లో పనులు ప్రారంభం
- ▪ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ఇళ్లు
- ▪ ఎల్3లో ఉన్నా.. నిర్మాణం మొదలైతే ప్రత్యేక అనుమతి
- ▪ బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు నిధులు
- ▪ నిర్మాణం ప్రారంభించని అనర్హుల ఇళ్ల మంజూరు రద్దు

రాయదుర్గం:
క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులందరికీ ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా కొనసాగుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.


3లో..

## పోటీ పరీక్షల్లో సిలబస్ మార్పు అంశంపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన

**హైదరాబాద్:**
ఉద్యోగ నియామక పోటీ పరీక్షలకు సంబంధించి టీజీపీఎస్సీ కీలక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నిర్వహించే పరీక్షల సిలబస్‌లో మార్పుపై వస్తున్న ఊహాగానాలపై స్పందించింది. తాము ఎలాంటి సిలబస్ కమిటీని ఏర్పాటు చేయలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. సిలబస్ మార్పు ప్రచారంతో ఆందోళన చెందుతున్న అభ్యర్థుల నుంచి వచ్చిన వినతులు, సందేహాలపై స్పందించిన కమిషన్.. పోటీ పరీక్షల సిలబస్‌లో పెద్దగా ఏవైనా మార్పులు ప్రతిపాదిస్తే ఏడాది ముందే తెలియజేస్తామని పేర్కొంది. ఒకవేళ సిలబస్‌లో స్వల్ప మార్పులు ఉన్నా గానీ.. ఆ వివరాలను సంబంధిత నియామక ప్రకటనతో పాటే జారీ చేస్తామని టీజీపీఎస్సీ కార్యదర్శి తెలిపారు.

## జూరాల ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత.. బీఆర్ఎస్ నేతల అరెస్ట్


మిగతాది 3లో

## స్పీకర్‌ను దూషించిన కేసు..
## తాతా మధు, నవీన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్:**
శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దూషించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వారిని అరెస్టు చేయొద్దంటూ గతంలో నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు.


మిగతాది 3లో

# సీఎం విజయ్‌పై ఎన్నో సందేహాలున్నాయ్..! కానీ,..: ప్రకాశ్ రాజ్

రెండోవపేజీ తరువాయి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తర్వాత టీవీకే పార్టీపైనా, సీఎం విజయ్‌పైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తాజాగా స్వరం మార్చారు. ప్రభుత్వం ఏర్పాటై 120 రోజులు పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ.. అప్పుడే విజయ్ పనితీరును అంచనా వేయడం పొరపాటు అవుతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలకు ఆయన్ని జవాబుదారీగా నిలబెట్టేందుకు కనీసం సంవత్సరమైనా సమయమివ్వాలని అన్నారు.

"సీఎం విజయ్, టీవీకేపై పలు సందేహాలున్నాయి. కేవలం టీవీకే పార్టీకి ఓట్లేసిన వారికే విజయ్ సీఎం కాదు.. రాష్ట్ర ప్రజలందరికీ సీఎం. ఆయన పనితీరుపై అప్పుడే ఓ అంచనాకు రావడం సబబు కాదు. కనీసం ఏడాదైనా సమయమివ్వాలి" అని ప్రకాశ్ రాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఆందోళనలు జరుగుతుంటే.. ప్రజలు తమ డిమాండ్లను తెలియజెప్పేందుకే నిరసన చేస్తున్నారని భావించాలి తప్ప.. వాటిని అణిచివేసేందుకు ప్రయత్నించకూడదన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా.. ఇదే వర్తిస్తుందని చెప్పారు.

సచివాలయం పనిచేయడానికే.. సముద్రాన్ని చూస్తూ కూర్చోవడానికి కాదు!

ఇటీవల విజయ్ యూకే పర్యటనకు వెళ్లడం, అక్కడ ప్రముఖ నటుడు అజిత్‌కుమార్‌తో కలిసి కారు రేసింగ్ పోటీలను వీక్షించడంపైనా ప్రకాశ్ రాజ్ స్పందించారు. అందులో తప్పేమీ లేదని, ఆయన ఏ పనిమీద అక్కడి వెళ్లారో దాన్ని నెరవేర్చుకొని వచ్చారా? లేదా? అన్నదే ముఖ్యమని చెప్పారు. విదేశీ పర్యటనకు వెళ్లి రూ.వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చానని విజయ్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. విజయ్‌పై ప్రకాశ్ రాజ్ తీవ్ర స్థాయిలో మండిపడిన సంగతి తెలిసిందే.

# అయోధ్య రామాలయంలో 105 సార్లు విరాళాల చోరీ



అయోధ్య రామాలయంలో విరాళాల చోరీకి సంబంధించి సిట్ దర్యాప్తులో కీలక వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఒకట్రెండు సార్లు కాదు.. ఏకంగా 105 సార్లు విరాళాల చోరీ జరిగినట్లు సిట్ గుర్తించింది. చోరీ దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. చోరీకి పాల్పడిన వారందరినీ గుర్తించినట్లు వివరించింది. అయోధ్య విరాళాల చోరీ కేసుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సిట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. దర్యాప్తులో గుర్తించిన వివరాలను న్యాయస్థానానికి వివరించారు. పూర్తిస్థాయి దర్యాప్తు త్వరలోనే పూర్తవుతుందని, సెప్టెంబర్ 25 లోపు ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని కోర్టుకు తెలిపారు.

విచారణ సందర్భంగా న్యాయస్థానం పలు అంశాలను లేవనెత్తింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎంతమందిని అరెస్టు చేశారు?ఆధారాల సేకరణ ఎంత వరకు వచ్చింది తదితర అంశాలపై తుషార్ మెహతాను ప్రశ్నించింది. ఇప్పటి వరకు సేకరించిన సీసీటీవీ ఫుటేజీలు, ఇతర ఆధారాలను కోర్టుకు సిట్ సమర్పించింది. దర్యాప్తు వివరాలకు సంబంధించిన కాపీలను తమకు కూడా ఇవ్వాలని పిటిషనర్లు కోరగా.. న్యాయస్థానం తిరస్కరించింది. నిధుల చోరీ కేసు వ్యవహారంలో తన డ్రైవర్ అరెస్టు కావడంతో శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి పదవికి చంపత్ రాయ్, మరో సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ట్రస్టులో సీఈవో నేతృత్వంలో పరిపాలనా వ్యవస్థను అమలు చేశారు. మాజీ సైనికాధికారి జితేంద్ర మిశ్రాను సీఈవోగా నియమించారు.

# రూ.813 కోట్లు వెంటనే రైతులకు చెల్లించాలి

రెండోవపేజీ తరువాయి


అవార్డులు జారీ చేసి, చెల్లింపులకు అన్ని ఏర్పాట్లు పూర్తయిన తరువాతే టోకెన్లు సమర్పించాలని స్పష్టం చేశారు."రైతుల భూములను తీసుకునే విషయంలో ప్రభుత్వం అన్యాయం చేయాలని కోరుకోవడం లేదు. చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత ప్రక్రియకు లోబడి సాధ్యమైనంత వరకు మార్కెట్ ధరలకు దగ్గరగా పరిహారం అందించాలి" అని మంత్రి పేర్కొన్నారు.

అవార్డు ప్రకటించిన తరువాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, అడ్వొకేట్ జనరల్‌తో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జిల్లాలవారీగా సమస్యలపై సమీక్ష**

నల్గొండ, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో భూసేకరణకు ఎదురవుతున్న సమస్యలను మంత్రి జిల్లాలవారీగా సమీక్షించారు. నల్గొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయిన తరువాత దాని ప్రయోజనాలు రైతులకు అందాలంటే పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. "ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయినా, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తికాకపోతే పెట్టిన పెట్టుబడికి ఆశించిన ప్రయోజనం దక్కదు" అని మంత్రి హెచ్చరించారు. భూసేకరణ ప్రక్రియలో రెండు, మూడు వారాల సమయాన్ని సాధారణ పరిపాలనా జాప్యంగా భావించవద్దని కలెక్టర్లకు సూచించారు. ప్రతి దశకు నిర్దిష్ట గడువు పెట్టుకొని సాధ్యమైనంత తక్కువ సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అనేక సాగునీటి ప్రాజెక్టుల ప్రధాన పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, పంపిణీ కాలువలు, అనుసంధాన పనులు, కొద్దిపాటి భూసేకరణ పెండింగ్‌లో ఉండటంతోనే వాటి ఫలాలు రైతులకు అందడం లేదని మంత్రి తెలిపారు. అందువల్ల భూసేకరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని స్పష్టం చేశారు.

# మళ్లీ తెరపైకి ధర్మస్థల హత్యాచార కేసు



సుమారు 14ఏళ్లుగా మిస్టరీగా ఉన్న 'ధర్మస్థల' అత్యాచారం, హత్య కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కేసులో మళ్లీ దర్యాప్తు చేపట్టాలని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. మూడు నెలల్లో విచారణ పూర్తి చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని పేర్కొంది. 2012 అక్టోబర్ 9న ధర్మస్థలలో 17 ఏళ్ల యువతి అపహరణకు గురై.. మరుసటి రోజు నేత్రావతి నది సమీపంలో శవమై కనిపించించిన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. కేసును తొలుత కర్ణాటక సీఐడీ దర్యాప్తు చేయగా.. అనంతరం సీబీఐ కి అప్పగించారు. ఈ కేసులో సంతోష్‌రావు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. తగిన ఆధారాలు లేకపోవడంతో 2023లో సీబీఐ స్పెషల్ కోర్టు అతడిని నిర్దోషిగా విడుదల చేసింది. బాధితురాలి తల్లి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. గత దర్యాప్తులో కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోలేదని ఆమె ఆరోపించారు. కేసులో సరైన దర్యాప్తు జరగలేదని పేర్కొంటూ మళ్లీ విచారణ జరపాలని కోరారు. ఈ మేరకు పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు.. కేసును పునర్విచారణ చేపట్టాలని ఆదేశించింది. దీంతో ఈ కేసులో న్యాయం జరుగుతుందా? అసలు నేరానికి పాల్పడింది ఎవరు? అనే ప్రశ్నలకు ఈసారైనా సమాధానాలు లభిస్తాయా అనేది ఆసక్తికరంగా మారింది.

# సింగరేణి స్థలాల్లో నివాసితులకు పట్టాలు

రెండోవపేజీ తరువాయి

ఆదివారం మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట హనుమాన్ ఆలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజశేఖర్‌రెడ్డి హయాంలో భట్టి విక్రమార్క సింగరేణి ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న వారి పట్టాలను క్రమబద్ధీకరించారని గుర్తుచేశారు. ఇంకా మిగిలిన వారి స్థలాలకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేసుకొని పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# జురాల ప్రాజెక్టు వద్ద ఉద్రిక్తత.. బీఆర్ఎస్ నేతల అరెస్ట్

రెండోవపేజీ తరువాయి

జురాల ప్రాజెక్టు వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది. సాగునీటి కోసం బీఆర్ఎస్ నేతలు, రైతులు ఆందోళన చేపట్టారు. ప్రాజెక్టు వద్దకు ర్యాలీగా వెళ్లారు. ఈ నేపథ్యంలో వారిని అడ్డుకోవడానికి పోలీసులు వెళ్లగా వారి వాహనాలను అడ్డగించారు. రోడ్లపై కర్రలు, స్తంభాలను అడ్డంగా నిలిపారు. దీంతో ప్రాజెక్టు వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది.

అయితే నిరసన సందర్భంగా జురాల ప్రాజెక్టు వద్దకు వెళ్లడానికి యత్నించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా ప్రాజెక్టు వద్దకు వెళుతున్న రైతులను అడ్డుకోవడంతో అక్కడే ఉన్న సమాంతర కాలువల్లో దిగి నిరసన తెలిపారు. రైతులు, బీఆర్ఎస్ నేతల ఆందోళనలతో జురాల ప్రాజెక్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.



# ఉద్రిక్తతలు తీవ్రతరం.. జెపొరిజియా లక్ష్యంగా రష్యా దాడులు

రష్యా, ఉక్రెయిన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. కీవ్ సైన్యం ఆదివారం దాదాపు 1000కి పైగా డ్రోన్లలో రష్యాపై దాడి చేసిన నేపథ్యంలో.. రష్యా ప్రతిదాడులకు దిగింది. ఉక్రెయిన్‌లో కీలకమైన జపోరిజియా నగరంపై దాడులు ప్రారంభించింది. నగరంలోని షాపింగ్ మాల్స్, అపార్ట్‌మెంట్లను లక్ష్యంగా చేసుకొని మాస్కో దాడులు చేస్తున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ దాడుల్లో పలువురు గాయపడినట్లు తెలిపారు.

**మాస్కోపైకి ఉక్రెయిన్ డ్రోన్ల దండు**

తాజా దాడులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. రష్యా రిఫైనరీలను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందన్నారు. తమ రిఫైనరీలపై దాడులు చేయడంతో మాస్కో నియంత్రణ కోల్పోయిందని చెప్పారు. పరస్పర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో యుద్ధ విరమణ దిశగా ప్రయత్నాలు ఫలించే అవకాశాలు కనిపించడం లేదు. న్యూయార్క్‌లో ఈ వారం ఐక్యరాజ్య సమితి వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో.. జెలెన్‌స్కీ సమావేశమయ్యే అవకాశం ఉంది. రష్యాతో ఉద్రిక్తతలు తగ్గించే అంశంపై వారు చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సమావేశానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ హాజరు కావడం లేదు.

# సిట్టింగ్ విచారణకు సవాల్ విసిరాం

రెండోవపేజీ తరువాయి

సిరిసిల్ల ప్రజలకు రేవంత్ ముఖం ఏలా చూపిస్తారని తమపై చేసిన ఆరోపణలకు సీఎం క్షమాపణలు చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలను మోసం చేశారని దీనికై రాజన్నను దర్శించుకొని పాప ప్రక్షాళన చేసుకోవాలని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు చేస్తున్న డ్రామాలు ఆపాలని వారిని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.

# పతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు: పొంగులేటి

రెండోవపేజీ తరువాయి

ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపు పత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదు. అధికారం పోయాక.. పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు. గత ప్రభుత్వం నగరానికి దూరంగా.. ప్రజలు ఉండలేని చోట ఇళ్లు నిర్మించింది. మేం రద్దీగా ఉండే, చాలా ఖరీదైన ప్రాంతాల్లో టవర్స్ నిర్మించి, ఇళ్లు ఇస్తున్నాం. పేదలయితే చాలు.. ఏ పార్టీ వారు అని చూడకుండా ఇల్లు మంజూరు చేస్తున్నాం. వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం ప్రారంభిస్తాం" అని తెలిపారు.

**ఎల్3 కేటగిరీపై కీలక నిర్ణయం**

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి విచారణలో అనర్హులుగా తేలిన వారిని అధికారులు ఎల్3 కేటగిరీలో పెట్టిన విషయం తెలిసిందే. అయితే.. ఎల్3 కేటగిరీలో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభించినవారికి ప్రత్యేక అనుమతి ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఎల్3లో ఉన్నప్పటికీ.. బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇళ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని అనర్హులకు రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఎల్3 కేటగిరీలోని అనర్హులకు రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు.

# అక్టోబర్ 20 నుంచి అమల్లోకి భారత్-న్యూజిలాండ్ ఎఫ్‌టీఏ: గోయల్

రెండోవపేజీ తరువాయి

భారత్, న్యూజిలాండ్ మధ్య ఏప్రిల్ 27న ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం.. భారత్ నుంచి న్యూజిలాండ్‌కు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపైనా ఎలాంటి సుంకం ఉండదు. అంతేకాకుండా రానున్న 15 ఏళ్లలో న్యూజిలాండ్ 20 బిలియన్ యూఎస్ డాలర్ల మేర భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఈ ఒప్పందం మార్గం సుగమం చేస్తుందని గోయల్ తెలిపారు.

"న్యూజిలాండ్‌తో మరింత బలమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పేందుకు భారత్ నిబద్ధతతో వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 20న దసరా సందర్భంగా భారత్–న్యూజిలాండ్ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం ప్రారంభం కాబోతోంది" అని గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం భారత్‌లోని వ్యవసాయ ఉత్పాదకతపైనా ప్రభావం చూపిస్తుందని, న్యూజిలాండ్ సాంకేతికత భారతదేశపు అవసరాలను, పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఓటరు జాబితాలో పేరు అంశం.. సోనియా గాంధీకి మళ్లీ చిక్కులు

రెండోవపేజీ తరువాయి

ఆ ఉత్తర్వును సవాల్ చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌పై తాజాగా దర్యాప్తు చేపట్టిన ఢిల్లీ న్యాయస్థానం.. ఆ తీర్పును పక్కనబెట్టింది. దీంతో సోనియా పౌరసత్వ అంశంపై దర్యాప్తునకు మార్గం సుగమం అయ్యింది.

మేజిస్ట్రేట్ కోర్టు ఉత్తర్వులు సరైన వివరణ లేనివని పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే వాటిని కొట్టివేశారు. చట్టపరమైన నియమాలు పాటించకపోవడం, సంబంధిత అధికారి వాదనలను వినకపోవడం వంటి అనేక లోపాలు ఈ ఉత్తర్వులో ఉన్నట్లు గుర్తించామన్నారు.తదుపరి విచారణను సెప్టెంబర్ 29కి వాయిదా వేశారు.

1983లో సోనియాగాంధీకి భారత పౌరసత్వం వచ్చింది. అయితే 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గతేడాది ఆగస్టులో భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అందులో గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. పౌరసత్వం లేని సోనియా పేరును ఓటరు జాబితాలో చేర్చి అప్పటి కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని ఆరోపించారు.

# స్పీకర్‌ను దూషించిన కేసు.. తాతా మధు, నవీన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు

రెండోవపేజీ తరువాయి

నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పీపీ నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను తాతా మధు, నవీన్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులపైనా దాడి చేశారని చెప్పారు. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డికి ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.

# జూరాల ఆయకట్టుకు నీళ్లివ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం

రెండోవపేజీ తరువాయి

వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా? అని ప్రశ్నించారు."కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు. జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు. పాలమూరుపై అంత ప్రేమ ఉంటే రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదు? కేసీఆర్ రిజర్వాయర్లు కట్టకపోవడం వల్లే నీళ్లను నిల్వ చేసుకోలేకపోతున్నాం. పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారు.

కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు. మా ప్రభుత్వంలో ఈ వాటా 43 శాతం వరకు ఉంది. నీటి కేటాయింపుల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాజీపడదు. 15 టీఎంసీలతో గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చాం. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి ఇంకా నీళ్లు వస్తాయని భావిస్తున్నాం. ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను సరైన పద్ధతిలో ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాం. వచ్చే సీజన్‌కు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం" అని అన్నారు.

# రాయవరంలో హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**కుకునూరు పల్లి సెప్టెంబర్ 21 (నేటి తరం)**



సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామంలో సోమవారం హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్‌ను డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , మాజీ రైతుబంధు సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ దేవి రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రాయవరం గ్రామ రైతులకు యూరియా ఇతర ఎరువులు సులభంగా అందుబాటులో ఉండేలా హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ బూడిద రమేష్ గౌడ్ చొరవతో, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సహకారంతో రాయవరం గ్రామానికి హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ మంజూరు చేయించుకోవడం జరిగింది.ఇకపై రాయవరం గ్రామ రైతులు యూరియా కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రాయవరం గ్రామంలోనే యూరియా కొనుగోలు చేసుకునే వెసులుబాటు కలగనుంది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణపురం గణేష్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హాకా ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు సహకరించిన డాక్టర్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కి రాయవరం గ్రామ రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వినాయకుని దర్శించుకున్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 21,(నేటితరం)**



దేవరకొండ మండలం చింతభవి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ......గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.గణనాథుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బొడ్డు గోపాల్ గౌడ్,మాజీ సర్పంచ్ నోముల మల్లేష్,బొడ్డుపల్లి కృష్ణ,బదేపల్లి పులిరాజ్ గౌడ్,వడత్య బాలు,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఊరు పేరు కై ఉద్యమిస్తాం.

- సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ

**గజ్వేల్ సెప్టెంబర్ 21, (నేటి తరం)**





మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం తమ సొంత ఇళ్లను, సాగు భూములను త్యాగం చేసిన నిర్వాసిత గ్రామాల ప్రజల ఉనికి గుర్తింపునకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం కార్యదర్శి శివలింగ కృష్ణ సోమవారం గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో పార్టీ నాయకులతో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తరతరాల నుంచి వస్తున్న మా గ్రామాల పేర్లను రికార్డుల నుంచి తొలగించి, ముట్రాజ్‌పల్లి అనే పేరును నమోదు చేయడం వల్ల మా గ్రామాల ఉనికి, సంస్కృతి, చారిత్రక గుర్తింపు పూర్తిగా కనుమరుగైపోయే ప్రమాదం ఏర్పడింది. దీనివల్ల ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డులు, కుల-నివాస ధృవీకరణ పత్రాలు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ పథకాలు, నష్టపరిహారాలు మరియు ఇతర దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి.

మేము ప్రాజెక్టు కోసం ఊళ్లను త్యాగం చేశామే తప్ప, మా గ్రామాల గుర్తింపును కాదని స్పష్టం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ రికార్డులలో ప్రజల అన్ని రకాల గుర్తింపు కార్డులలో మా పాత గ్రామాల పేర్లనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కొండ కింది పోచయ్య పట్టణ కార్యదర్శ స్వర్గం రాజేశం సిపిఐ పార్టీ నాయకులు వెంకట చారి వెంకటేశం పోతుల శంకర గూడూరి బాల నర్సు మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

# యూనియన్ బ్యాంక్‌లో గృహ రుణాలపై అవగాహన

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 (నేటి తరం జిల్లా ప్రతినిధి):**



ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక గృహ రుణ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. రీజినల్ హెడ్ కె. నటరాజ్ సూచనల మేరకు పెద్దపల్లి జెండా రోడ్డులోని బ్యాంకు శాఖలో సోమవారం గృహ రుణాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రిటైల్ లోన్ విభాగం అధిపతి సంతోష్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో గృహ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కొత్త ఇంటి నిర్మాణంతో పాటు ఇళ్ల మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు కూడా రుణ సదుపాయం వర్తిస్తుందని పేర్కొన్నారు.ఆసక్తి ఉన్న వారు జన్-సమర్థ్ ఆన్‌లైన్ వేదిక ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రుణాలకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతల కోసం సమీపంలోని యూనియన్ బ్యాంక్ శాఖ లేదా రిటైల్ లోన్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ వైకుంఠ రావు, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 23న ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించాలి

- మండపాల నిర్వాహకులతో రూరల్ పోలీసుల సమావేశం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 21 : నేటి తరం జిల్లా ప్రతినిధి**





వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు పెద్దపల్లి రూరల్ పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 23న రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో గణపతి నిమజ్జనం నిర్వహించాలని అధికారులు సూచించారు.ఈ మేరకు సోమవారం రంగంపల్లి సాయిరాం ఫంక్షన్ హాల్‌లో వివిధ గ్రామాల గణపతి మండపాల నిర్వాహకులతో రూరల్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏసీపీ గజ్జి కృష్ణ, తహసీల్దార్ రాజయ్య, సీఐ ప్రవీణ్‌కుమార్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ డీజే వద్దు.. బాజానే ముద్దు అంటూ నిమజ్జన వేడుకల్లో శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ నెల 23న మధ్యాహ్నం నుంచే గణపతులను నిమజ్జనానికి తరలించాలని, నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఏసీపీ తెలిపారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సీఐ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 23వ తేదీన అన్ని మండపాల నిర్వాహకులు సమన్వయంతో గణపతులను నిమజ్జనానికి తరలించాలని సూచించారు. పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటిస్తూ సహకరించాలని కోరారు.

తహసీల్దార్ రాజయ్య మాట్లాడుతూ డీజేలకు ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలను నిర్వహించాలని సూచించారు.

రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, గణపతి మండపాల నిర్వాహకులు పోలీసు, రెవెన్యూ అధికారులకు సహకరించి నిమజ్జన వేడుకలను విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రూరల్ ఎస్సై నాయిని మధుకర్, ఎస్సై శ్వేత, వివిధ గ్రామాల సర్పంచులు, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి నగర్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- ఏడో రోజు అన్నదానం.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
- లడ్డూలు, పెన్నులు, నోటుపుస్తకాల వేలంపాటకు విశేష స్పందన
- తల్లి గంగమ్మ ఒడికి చేరిన విఘ్నేశ్వరుడు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22, (నేటితరం);**







వినాయక చవితి సందర్భంగా వాజ్‌పేయి నగర్‌లో కట్టా సాంబయ్య, కట్టా దుర్గారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఏడు రోజులుగా ప్రత్యేక పూజలందుకున్న విఘ్నేశ్వరుని వద్ద ఉంచిన లడ్డూలు, పెన్నులు, నోటుపుస్తకాలకు నిర్వహించిన వేలంపాట భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రెండు లడ్డూలకు నిర్వహించిన వేలంపాటలో అవంతిక, చిన్నబాబు కలిసి ఒక లడ్డూను రూ.4,801కు సొంతం చేసుకోగా, మరో లడ్డూను చంద్రహాసిని రూ.4,201కు దక్కించుకున్నారు. అదేవిధంగా విఘ్నేశ్వరుని వద్ద పూజించిన మూడు పెన్నులను వేలం వేయగా ఒక్కొక్క పెన్నును రూ.111 చొప్పున అమ్ములు, గౌతమ్, కన్నయ్య సొంతం చేసుకున్నారు. మూడు నోటుపుస్తకాలకు నిర్వహించిన వేలంపాటలో ఆద్య రూ.201కు, చంద్రహాసిని రూ.371కు, అక్షయ అత్యధికంగా రూ.1,001కు ఒక నోటుపుస్తకాన్ని సొంతం చేసుకున్నారు. భక్తులు ఉత్సాహంగా వేలంపాటలో పాల్గొనడం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం, వేలంపాట విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వాజ్‌పేయి నగర్ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేలంపాట కార్యక్రమం అనంతరం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల భజనలు, జై గణేశ్ నామస్మరణల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. గణనాథుడిని శోభాయాత్రగా తీసుకెళ్లి తల్లి గంగమ్మ ఒడికి చేర్చారు. దీంతో వాజ్‌పేయి నగర్‌లో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి.

# నిజాంపేట్, ప్రగతినగర్‌లో ఘనంగా గణేశ్ ఉత్సవాలు

- ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ
- అక్షయ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో రూ.12,500 పలికిన లడ్డూ

**నేటి తరం బాచుపల్లి, సెప్టెంబర్ 21**

బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్, ప్రగతినగర్‌లలో గణేశ్ ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా కాలనీలు, బస్తీలలోని మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మహిళలు, పిల్లలు, పెద్దలకు ప్రత్యేకంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.బండారి లేఅవుట్ రోడ్ నంబర్ 4ఏ లోని అక్షయ క్యాస్టల్ అపార్ట్‌మెంట్‌లో మొదటిసారిగా వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంపాటలో హన్మంతరావు రూ.12,500 పలికి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఉత్సవాల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వరుసగా రెండో ఏడాది గణపతి లడ్డూ కైవసం

- రూ.2,00,116కు లడ్డూను దక్కించుకున్న గిల్ల మహేష్

**నేటి తరం సెప్టెంబర్ 21,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.**

కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని చీర్యాల్ ద్వారకామయి ఎన్‌క్లేవ్‌లో రెండవ వార్షిక గణపతి చతుర్థి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సంప్రదాయ గణపతి లడ్డూ వేలం ఉత్సాహభరితంగా సాగింది.

వేలంలో గిల్ల మహేష్ రూ.2,00,116కు గణపతి లడ్డూను కైవసం చేసుకున్నారు. ప్రత్యేకంగా, వరుసగా రెండో ఏడాది కూడా గిల్ల శ్రీకన్య--గిల్ల మహేష్ దంపతులే లడ్డూను దక్కించుకోవడం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో ఎన్‌క్లేవ్ వాసులు, భక్తులు, ఉత్సవ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ఎం.కె. ప్రసాద్, పి.బి.ఎస్.ఎస్. శ్రీనివాస్, గుగులోత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు గిల్ల శ్రీకన్య--గిల్ల మహేష్ దంపతులను అభినందించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న ఎన్‌క్లేవ్ నివాసులు, భక్తులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వర్కుటి మదన్ రావు మృతి

ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన మాజీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వర్కుటి మదన్ రావు అనారోగ్యంతో ఆదివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన మృతిపట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోలుగూరి సదయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వర్కుటి మదన్ రావు దేశ రక్షణ రంగంలో ఆర్మీతో పాటు రైల్వే శాఖలో సేవలందించారు. ఉద్యోగ విరమణ అనంతరం కొంతకాలం కమ్యూనిస్ట్ పార్టీలో పనిచేసిన ఆయన అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.మదన్ రావు మృతి పార్టీకి, ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటని మోలుగూరి సదయ్య పేర్కొన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మదన్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.అనంతరం మదన్ రావు భౌతికదేహంపై కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహమ్మద్ సజ్జు, రామంచ రాజు, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ అకినపల్లి వెంకటేష్, మట్ట రాజు, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొని మదన్ రావు మృతికి సంతాపం తెలిపారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు



**నేటితరం సెప్టెంబర్ 21 సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామం తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా పుట్టపాక గ్రామంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీమతి గజం అనిత సత్యనారాయణ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, చేనేత కార్మికులు మరియు బహుజనుల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ, కార్యదర్శి పగిడిమర్రి భావనాఋషి, చిటిప్రోలు నాగరాజు, గజం భద్రయ్య, సిల్క్ సొసైటీ డైరెక్టర్ రావిరాల శ్రీనివాస్ పాల్గొని బాపూజీ సేవలను స్మరించుకున్నారు.

ఈ నివాళి కార్యక్రమంలో నాయకులు కొలను వెంకటేశం, కానుగుల యాదయ్య, శిలివేరు జంగయ్య, బాతరాజు లింగయ్య, గజం మధుసూదన్, చెరిపెల్లి భావనాఋషి, పున్న చంద్రశేఖర్, గుండు జగన్మోహన్, డాక్టర్ గంజి మల్లిఖార్జున, జెల్ల నరేందర్,వంగర శ్రీనివాస్, గంజి కోటేశ్వర్, సామల శ్రీను, ఏల సదాశివరావు, గంజి సునీల్, చిటిప్రోలు రమేష్, జెల్ల నరేందర్, గంజి కిషోర్, పున్న మహేష్, కోట సాంబశివరావు, ఏల శ్రీనివాస్, ఏల గాలయ్య, గుజ్జరి వెంకటేశం, జంజనం వెంకటేశ్వర్లు, మంగళపర్తి లక్ష్మణ్ లతో పాటు పద్మశాలి సంఘం నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడా దుస్తుల పంపిణీ



**కుకునూర్ పల్లి సెప్టెంబర్ 21, (నేటి తరం)**

కుకునూర్‌పల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు చెన్న శ్రీనివాస్, బైలాజికల్ సైన్స్ టీచర్ పద్మావతి టీచర్ లు 20000వేల రూపాయల తమ సొంత నిధులతో క్రీడా దుస్తులు , ఐడీ కార్డులు పంపిణీ చేశారు.ప్రతి సంవత్సరం కొత్తగా ప్రవేశం పొందే విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు, ఐడీ కార్డులు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న హెచ్ఎం చెన్న శ్రీనివాస్ సార్ సేవా నిరతిని ఉపాధ్యాయులు, గ్రామస్థులు కొనియాడారు.

# గణనాథుని సన్నిధిలో ఘనంగా అన్నదానం

నేటి తరం ప్రతినిధి వేములవాడ



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పండుగలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవకు వేదికలుగా నిలవాలని అన్నారు. యువతలో సేవాభావం పెంపొందితే సమాజ వికాసానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు, పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకంగా రేషన్ పంపిణీ

నేటి తరం ప్రతినిధి వేములవాడ



అర్హులైన పేదలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు రేషన్ పంపిణీలో పారదర్శకత పెంచేందుకే స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేస్తోందని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డులో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను స్థానిక కౌన్సిలర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో నియోజకవర్గంలో వేలాది మంది అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. స్మార్ట్ కార్డుల్లో క్యూఆర్ కోడ్, హోలోగ్రామ్ వంటి భద్రతా ప్రమాణాలు ఉండటంతో నకిలీ కార్డులను అరికట్టడంతో పాటు అర్హులకే రేషన్ అందేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు ఫీర్ మహమ్మద్, రేషన్ డీలర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీ -3 ఏరియా ఓసీ-1 గనిలో 2 ఎక్స్-200 షావెల్స్ ప్రారంభం

నేటి తరం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 21:



అర్జీ -3 ఏరియాలోని ఓసీ-1 ఓపెన్ కాస్ట్ గనిలో టాటా హిటాచీకి చెందిన 1 క్యూబిక్ మీటర్ సామర్థ్యం గల ఒక్కో షావెల్ విలువ రూ.76.7 లక్షల విలువైన రెండు ఈఎక్స్ -200 షావెల్స్ ను జీఎం సుంకర మధుసూదన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ నూతన యంత్రాలతో ఉత్పత్తి లక్ష్యాలను సులభంగా చేరుకుంటామని, కార్మికులందరూ భద్రతా నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓసీ -1 పీఓ ప్రవీణ్ విఠల్, మేనేజర్ పాపయ్య, సేఫ్టీ ఆఫీసర్ అజయ్, ఎస్‌డి హేచ్ ఓడి నజీర్ అహ్మద్, సీనియర్ ఇంజనీర్స్, రామకృష్ణ, మోహన్ రెడ్డి, ఫోర్ మేన్స్ సత్యకిరణ్, గాదె సమ్మయ్య, నూతి శ్రీనివాస్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఇరుగురాల శ్రీనివాస్, కార్మికులు, యూనియన్ నాయకులు, టాటా హిటాచీ కంపెనీ ఇంజనీర్లు స్వరూప్, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

నేటి తరం ప్రతినిధి వేములవాడ



వేములవాడ పట్టణంలో బుధవారం జరగనున్న వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువు కట్ట వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ దీపాలు, బారికేడింగ్, పారిశుద్ధ్య పనులు, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. పట్టణ ప్రజలు, యువత ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండ రాజశేఖర్, మేనేజర్ సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంటి సుకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో 76పై కాంగ్రెస్ చిల్లర డ్రామాలు..

- ఎన్నికల లబ్ధి కోసమే కమిటీల పేరిట నాటకాలు
- కార్మికుల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ధ్వజం



నేటి తరం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 21:
సింగరేణి కార్మికుల సొంతింటి హక్కుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతూ, డ్రామాలు ఆడుతోందని మాజీ మంత్రి, టిబిజికేఎస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 76, జీవో 29ల ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వమే వేలాది మంది కార్మికులు, ప్రజలకు ఇళ్ల పట్టాలు అందించిందని... ఇప్పుడు కాంగ్రెస్ నేతలు కమిటీల పేరుతో కొత్త నాటకాలకు తెరలేపారని మండిపడ్డారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో టిబిజికేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్‌రెడ్డిలతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**కేసీఆర్ హయాంలోనే చారిత్రాత్మక నిర్ణయం..**

సింగరేణి ప్రాంతంలో దశాబ్దాలుగా నివాసముంటున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం జీవో 76, జీవో 29లను తీసుకొచ్చి దాదాపు 30,000 మందికి పట్టాల రూపంలో హక్కులు కల్పించిందని కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో సింగరేణి సంస్థను తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నారని, సోలార్ టెండర్లు, ఓబీ కాంట్రాక్టులు, బొగ్గు నిల్వల అవకతవకలతో వేల కోట్ల కుంభకోణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అలాగే మెడికల్ బోర్డులను నీరుగార్చి కార్మికుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారని, దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**ప్రజలను మళ్లీ వంచించేందుకు కాంగ్రెస్ నాటకాలు..**

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. సింగరేణి ప్రాంత ప్రజలను, కార్మికులను మళ్లీ మోసగించేందుకే కాంగ్రెస్ నాయకులు కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో, బిఆర్ఎస్ హయాంలో విట్టల్ నగర్, 18 ఇంక్లైన్ కాలనీల వంటి అనేక ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి సింగరేణి ద్వారా భూమి హక్కులు ఇప్పించి పట్టాల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని గుర్తుచేశారు. అప్పట్లో అప్లికేషన్లు పెట్టుకుని ఫీజులు చెల్లించిన అర్హులైన వారందరికీ పట్టాలు అందజేశామని తెలిపారు. అర్హులకు ఇంకా పట్టాలు అందకపోతే ఆ ప్రక్రియను కొనసాగించాలే తప్ప, పట్టాల పేరుతో రాజకీయం చేయడమేంటని ప్రశ్నించారు. ఒకవైపు చిన్నచిన్న వ్యాపారుల స్థలాలను, ఇళ్లను కూల్చివేస్తూ.. మరోవైపు కొత్తగా పట్టాలు ఇస్తామనడం పచ్చి మోసమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వంచనను, నాటకాలను సింగరేణి ప్రాంత ప్రజలు గమనించాలని, వారి మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, టిబిజికేఎస్ నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్..

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డి



నేటి తరం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 21:
గోదావరిఖని: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజల దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తే మార్షల్స్‌తో అడ్డుకున్నారని, ఈ ఘటనను ప్రజలంతా చూశారని అన్నారు. పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ టీషర్టులు ధరించి వెళ్లడం సరైనదైతే, తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీషర్టులు ధరించడం ఎందుకు తప్పని ప్రశ్నించారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు, 800 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఆరోపణలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా 66 ఎకరాలు అంటూ పేర్కొనడం వారి ఆరోపణల్లోని వైరుధ్యాన్ని చూపిస్తోందని విమర్శించారు. దళితుల పేరుతో ఉన్న అసైన్డ్ భూములు కేసీఆర్ అధీనంలో ఉన్నాయని, వాటిని దళితులకు పంచుతామని చెప్పడం కూడా ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కార్మికులు, ప్రజలు సింగరేణి భూముల్లో ఇళ్లు నిర్మించుకునేలా జీవో 76 తీసుకొచ్చారని హరీష్‌రెడ్డి తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం జీవో 22ఏ తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. జీవో 22ఏ ద్వారా భూములు కలిగిన వారి నుంచి 30 శాతం వాటాను తీసుకునే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా, భూదందాలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించిన హరీష్‌రెడ్డి, ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మరల్చేందుకే ఇలాంటి రాజకీయాలు చేస్తోందని మరోసారి విమర్శించారు. మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్లు ఐత శివ కుమార్, బక్కి కిషన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, పశుపుల బాపు, మేకల రామస్వామి, బోట్ల పోషం, రొడ్డ సంపత్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, కదర్ల శ్రీధర్, కడమండ్ల శ్రీహరి, కంకర దేవేందర్, కొండా సురేష్, పోయిల రవి, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, సార్ల ఉదయ్, నెవూరి నరేష్, ములుగురి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సీపీ సమన్వయ సమావేశం

నేటి తరం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 21:



వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్, సింగరేణి, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక,ఫిషరీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై సీపీ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, వినాయక నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగే నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. గత సంవత్సరం నిమజ్జనం సందర్భంగా ఎదురైన సమస్యలు, ఇబ్బందులు, లోపాలను సమీక్షించి,అవే సమస్యలు ఈ సంవత్సరం పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాలు, శోభాయాత్ర మార్గాలు,రద్దీ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలను ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఫిషరీస్, సంబంధిత శాఖల అధికారులు నిమజ్జన ప్రదేశాల్లో నీటి లోతు, ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు రక్షణ సిబ్బంది,శిక్షణ పొందిన ఈతగాళ్లు, రెస్క్యూ బృందాలు, అవసరమైన రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మున్సిపల్ అధికారులు నిమజ్జన ప్రదేశాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, లైటింగ్, రోడ్ల పరిస్థితి, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిమజ్జన మార్గాలు, మండపాలు, నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాలు, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లను ముందుగానే పరిశీలించి, ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అధికారులు అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఫైర్ టెండర్లు, సిబ్బంది, రక్షణ పరికరాలను కీలక ప్రాంతాల్లో సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సింగరేణి అధికారులు తమ పరిధిలోని నిమజ్జన మార్గాలు, రహదారులు, సంబంధిత ప్రాంతాల్లో అవసరమైన సహకారం అందించాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ అధికారులు నిమజ్జన శోభాయాత్ర మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణ, బందోబస్తు, పార్కింగ్, క్రేన్‌లు, ఇతర అత్యవసర సేవల సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీపీ ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, జైపూర్ సీఐ నవీన్ కుమార్,ఎస్ఐ భూమేష్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లోని పారిశుద్ధ్య యంత్రాలను వినియోగంలోకి తేవాలి..

– సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య



నేటి తరం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 21:
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వెనకాల మూలన పడి ఉన్న పారిశుద్ధ్య యంత్రాలను సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య పరిశీలించారు. అనంతరం సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి, సుందరీకరణ పేరిట అప్పటి ఐఏఎస్ మున్సిపల్ కమిషనర్ రెండు కోట్ల రూపాయలు వెచ్చించి అత్యాధునిక పారిశుద్ధ్య యంత్రాలను కొనుగోలు చేయడం జరిగింది కొనుగోలు చేసిన ఏడాది పాటు కార్యాలయానికి వాహనాలు రానందున వాహనాల గోల్మాల్ పేరిట ఏఐవైఎఫ్, ప్రజా సంఘాల పోరాట ఫలితంగా వాహనాలను తీసుకువచ్చినప్పటికీ అవి నాసిరకం వాహనాలు కావడం వల్ల కొన్ని రోజుల్లోనే మూలకు పడడం జరిగిందని తరువాత వచ్చిన అధికారులు గానీ పాలకవర్గం కానీ, ఆ వాహనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలనే ఆలోచన చేయకపోవడం దుర్మార్గ చర్య అని, ప్రజల సొమ్ము చెట్ల పొదల్లో నిరుపయోగంగా పడి ఉంటే కమిషనర్ మరియు మేయర్లకు దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ఉందని సూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ పరిధిలోని స్వీపింగ్ మిషన్ దాదాపు రూ.65 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసి ఎటువంటి ఉపయోగం లేకుండా మున్సిపల్ కార్యాలయం వెనుక పడి ఉందని రోడ్లను ఊడ్చుదానికి తీసుకొచ్చిన ఈ వెహికల్ పూర్తిగా మూలకు పడి ఉందని ఆరోపించారు. అంతేకాకుండా ట్రక్ మౌంటెడ్ గార్బేజ్ కంపాక్టర్ అనే రెండు వాహనాలు రూ.60 లక్షల పెట్టి కొనుగోలు చేసి కేవలం ఒక వాహనాన్ని ఉపయోగిస్తూ చిన్నచిన్న టెక్నికల్ అంశాలతో ఇంకో వాహనాన్ని మున్సిపల్ చెట్ల పొదల్లోనే వదిలివేయడం వల్ల దాదాపు రూ.30 లక్షల ప్రజాధనం వృధాగా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్టాటిక్ కంపాక్టర్ అనే యంత్రం చెత్త సేకరణలో అత్యంత కీలకమైనటువంటి ఈ యంత్రాన్ని రూ.70 లక్షలు వెచ్చించి రెండు యంత్రాలను కొని గౌతమి నగర్ లో నిరుపయోగంగా ఉంచడం జరిగిందని ఇలా హుక్ హోల్డర్ మిషన్ అయితేనేమి చెత్త సేకరణ ట్రాలీలయితేనేమి కోట్ల రూపాయలు వెచ్చించి నేడు ఈ వాహనాలన్నింటి చెట్ల పొదల్లో నిరుపయోగంగా పడి వేయడం వల్ల ప్రజాధనం వృధాగా పోతున్నారు. ఇప్పటికైనా రేపు జరగబోయే జనరల్ కౌన్సిల్లో ఈ వాహనాలకు సంబంధించిన టెక్నికల్ టీం ను ఏర్పాటు చేసి ఆ వాహనాలకు జరిగే ఖర్చును ఎస్టిమేట్ వేయించి వచ్చే కౌన్సిల్ సమావేశంలో ఎజెండాగా రూపొందించి వీటిని ఆమోదించాలని, త్వరలో ఈ వాహనాలను ఉపయోగంలోకి తీసుకువచ్చే విధంగా నగర మేయర్ మరియు కమిషనర్ చర్యలు తీసుకోవాలని సూర్య డిమాండ్ చేశారు.

# హిందూ పండుగలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ద్వేషం ఎందుకు.

» ఆందోళన చేస్తే గాని ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదల చేయలేదు.

» నీళ్లు విడుదల చేస్తున్నామని ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రకటన చేశారా..?

» కాంగ్రెస్ నేతల రాజకీయ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.

» బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు.

నేటి తరం కరీంనగర్

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించాల్సిన ఏర్పాట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వేడుకలకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కరీంనగర్లో జరిగే వినాయక నిమజ్జనా ఉత్సవానికి అవసరమైన నీళ్లను ప్రాజెక్టుల నుండి విడుదల చేసే విషయంలో మొండి వైఖరిని ప్రదర్శించిందని ఆయన ఆరోపించారు. ఇటీవల కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వినాయక నిమజ్జన ఏర్పాట్ల కోసం ఆయా ప్రాంతాలను సందర్శించి , నీటి సమస్య ను పరిష్కరించాలని అధికారులకు , రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారని ,అయినా కూడా నిన్నటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. హిందూ పండగల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ, వినాయక నిమజ్జనం సజావుగా జరగాలనే ఉద్దేశంతో బిజెపి ఆధ్వర్యంలో సోమవారం రోజున చింతకుంట కెనాల్ వద్ద భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించి , రేవంత్ రెడ్డి ప్రభుత్వ కళ్ళు తెరిపించే ప్రయత్నం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆందోళనకు దిగివచ్చి ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా కెనాల్ కు నీటిని విడుదల చేయించడం జరిగిందని , ఇది ముమ్మాటికి హిందూ ప్రజల విజయమన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం హిందూ పండుగల పట్ల అనుసరిస్తున్న వైఖరి సరికాదన్నారు. ప్రధానంగా.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఎస్సారెస్పీ, మిడ్ మానేరు, ఎల్ఎండీ పరిధిలోని కాలువల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు సరిపడా నీటిని విడుదల చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించలేని స్థితిలో ఉందన్నారు. ఒకపక్క కాలువలన్నీ ఎండిపోయి, పొలాలు నీళ్లు లేక బీళ్లుగా మారుతున్న సమయంలో... కనీసం హిందువులందరి ఐక్యతా పర్వదినమైన గణేశ్ నిమజ్జనానికి నీళ్లు వదలకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. ఎస్సారెస్పీలో 40 టీఎంసీలకు పైగా నీళ్లున్నప్పటికీ నీళ్లు ఇచ్చే ప్రసక్తే లేదని ప్రభుత్వం మొండిగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.. రంజాన్, క్రిస్మస్ సహా ఇతర మతాల



పండుగలకు నీళ్లే కాదు, వారు అడిగినన్ని నిధులిచ్చినా తాము ఏనాడూ అభ్యంతరం చెప్పలేదని, హిందూ పండుగలకు నిధులివ్వకపోగా, కనీసం నిమజ్జనానికి నీళ్లు కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ హిందూ వ్యతిరేక విధానానికి నిదర్శనం అన్నారు . "కాంగ్రెస్ అంటే ముస్లిం, ముస్లిం అంటే కాంగ్రెస్" అని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే మాట్లాడినప్పుడే హిందువులంటే ఆ పార్టీకి ఎంత చులకన భావమో ప్రజలందరికీ అర్థమైందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు భారీ ఎత్తున తరలివచ్చి చేపట్టిన 'చలో చింతకుంట' కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రజల ఆగ్రహం ముందు తలవంచిన ప్రభుత్వం ఆదరాబాదరగా ఎస్సారెస్పీ నుంచి నీటిని విడుదల చేయడానికి చర్యలు తీసుకుందన్నారు. , ఇది ముమ్మాటికి హిందూ ప్రజల విజయమేనని ప్రవీణ్ రావు స్పష్టం చేశారు.కాంగ్రెస్ నాయకులవి సిగ్గుచేటు వ్యాఖ్యలు.కరీంనగర్ కు చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు రాజకీయ అజ్ఞానిలా మాట్లాడుతున్నారని , నీటి విడుదల విషయంలో ఆ నాయకుడు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని బోయిన్పల్లి ప్రవీణ్ రావు ధ్వజమెత్తారు.. 100 ఓట్లు సాధించలేని , వార్డు మెంబర్ కూడా గెలవలేని వ్యక్తి ఈ విషయంలో కలగజేసుకొని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు నీటిని విడుదల చేస్తున్నట్టు ఆ నాయకునికి ప్రభుత్వం నుండి ఏమైనా అధికారికంగా పత్రం వచ్చిందా. లేదా నీటిపారుదల శాఖ మంత్రి చెప్పారా అనే విషయం చెప్పకుండా రాజకీయ చేయడం సరికాదు అన్నారు. అసలు హిందూ పండుగలపై కాంగ్రెస్ నేతలకు ద్వేషం ఎందుకని నిలదీశారు. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకుడు చేస్తున్న అర్థరహిత రాజకీయ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు క బండ రమణారెడ్డి మేకల వెంకటేష్ ఎన్నం ప్రకాష్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేడ్ల ప్రవీణ్ రెడ్డి,
ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల,
నక్క ప్రమోద్, రవి గోపాల్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

# బిజెపివి చీప్ పాలిటిక్స్..

– నిమజ్జన ఏర్పాట్లపై రాద్ధాంతం ఏంటి

– పవిత్ర పండుగలను రాజకీయం చేయడం తగదు

– డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్

నేటి తరం –కరీంనగర్:

వినాయక నిమజ్జన ఏర్పాట్ల విషయంలో బిజెపి పార్టీ చీప్ పాలిటిక్స్ రాజకీయాలకు తెర లేపడం సిగ్గుచేటని డిసిసి అధికార ప్రతినిధి అనంతుల రమేష్ మండిపడ్డాడు.. సోమవారం కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా కరీంనగర్ పట్టణంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు అంగరంగ వైభవంగా సాగుతున్నాయని, తాజాగా నిమజ్జనానికి నీళ్లు వదలం లేదని బిజెపి దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ మేయర్ పీఠాన్ని కైవాసం చేసుకున్న బిజెపి పండుగ ఏర్పాట్లను నిమజ్జనం చేసే విషయంలో బాధ్యత యుతంగా వ్యవహరించాల్సింది పోయి ధర్నాలకు దిగి,అనవసర అల్లర్లకు ఆజ్యం పోయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై ప్రభుత్వం ప్రతి ఏటా నిధుల కేటాయింపు తో పాటు ఎస్సారెస్పీ నీటి విడుదలపై చర్యలు తీసుకుంటున్న విషయం బిజెపికి తెలియంది కాదని, ప్రజల దృష్టి మరల్చేందుకు నిమజ్జనం ఏర్పాట్లను కూడా రాజకీయం చేయడం బిజెపికే చెందిందని మండిపడ్డారు.. ఎస్సారెస్పీ నీటి విడుదల విషయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి తోటి మాట్లాడి నీటి విడుదలకు కృషి చేశారని అన్నారు.. నీటి విడుదల ప్రక్రియను గమనించిన బిజెపి నాయకులు నీటి విడుదల క్రెడిట్ ను తమ ఖాతాలో వేసుకునేందుకు చీప్ పాలిటిక్స్ కు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు.. పవిత్రమైన పండుగలను కూడా రాజకీయాలకు జోడించి లబ్ధి పొందాలని బిజెపి తీరును ప్రజలు గమనిస్తున్నారని ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు..



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి మూడు రోజులు జైలు శిక్ష

నేటి తరం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 21:




రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ఉడ్రైవ్ లో దొరికిన ముగ్గురిని గోదావరిఖని ప్రిన్సిపల్ జ్యూడిషల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట సచిన్ రెడ్డి ముందు హాజరుపరుచగా ఇద్దరికీ రూ.20 వేల జరిమానా, ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా విధించారు. ఒక వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. సీఐ మాట్లాడుతూ వాహనం మద్యం తాగి వాహనం నడప రాదని, నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనానికి సంబంధించిన పత్రములు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాన్ని అతివేగంగా నడపరాదని, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ తెలిపారు.

# ఒక్క బర్త్‌డే కోసం... ఒక జీవితాన్ని కోల్పోవాలా?

■ రోడ్డు ప్రమాదంలో ప్రముఖ న్యూరోసర్జన్ దుర్మరణం..

■ అలసటతో డ్రైవింగ్‌పై ఆలోచింపజేస్తున్న విషాదం

నేటి తరం ప్రతినిధిఖ మ్మం సెప్టెంబర్ 21



ఖమ్మంలోని మమత ఆస్పత్రిలో న్యూరోసర్జన్‌గా సేవలందించిన డాక్టర్ కాసుకుర్తి జగదీశ్ (50) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ బయలుదేరిన ఆయన కారు ప్రమాదానికి గురై మంటల్లో చిక్కుకోవడంతో ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.వినాయక చవితి వేడుకల్లో పాల్గొనడంతో పాటు, వైద్య సేవల్లో భాగంగా పలువురు రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించిన అనంతరం తెల్లవారుజామున సుమారు ఐదు గంటలకు ఆయన స్వయంగా కారులో హైదరాబాద్ బయలుదేరినట్లు కుటుంబ సభ్యుల సమాచారం. ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో కారు ప్రమాదానికి గురికాగా, మంటలు వ్యాపించడంతో ఆయన కారులోనే మృతి చెందినట్లు తెలుస్తోంది.వేలాది మంది రోగులకు వైద్య సేవలు అందించిన ఓ నిపుణుడి ఆకస్మిక మరణం ఆయన కుటుంబానికే కాకుండా వైద్య రంగానికి కూడా తీరని లోటుగా మారింది.అలసటతో డ్రైవింగ్‌పై మరోసారి హెచ్చరిక ఈ విషాద ఘటన అలసట, నిద్రలేమి ఉన్న సమయంలో డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలపై మరోసారి ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది. ఎంత ముఖ్యమైన కార్యక్రమమైనా, ప్రయాణానికి ముందు తగిన విశ్రాంతి తీసుకోవడం, అవసరమైతే ప్రత్యామ్నాయ డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవడం, నిద్రగా లేదా అలసటగా అనిపిస్తే వాహనం నడపకుండా ఉండడం అత్యంత ముఖ్యం.పుట్టినరోజులు ప్రతి ఏడాది వస్తాయి. కానీ ఒక మనిషి ప్రాణం తిరిగి రాదు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకోవాలనే ఆలోచనలో కూడా ప్రయాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ ఘటన గుర్తుచేస్తోంది.
"గమ్యానికి చేరుకోవడం కంటే.. సురక్షితంగా గమ్యానికి చేరుకోవడమే ముఖ్యం."
డాక్టర్ జగదీశ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

# ఆర్జీ 1 ఏరియా జియం కార్యాలయంలో గణపతికి 108 రకాల నైవేద్యాలు

నేటి తరం ప్రతినిధి గోదావరిఖని సెప్టెంబర్ 21:



రామగుండం ఏరియా–1 జియం కార్యాలయ ఆవరణలో కొలువుదీరిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం 108 రకాల ప్రసాదాలతో ప్రత్యేక నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ.1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గణపతి దేవుడు విఘ్నాలు తొలగించే దేవుడని, ఉద్యోగులందరూ ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషదాయకమని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల కుటుంబాల సుఖసంతోషాలకు, క్షేమానికి గణనాథుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. 108 రకాల ప్రసాదాల నైవేద్యం ఈ ఉత్సవాలకు ప్రత్యేక విశిష్టత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పీవో శ్రావణ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు ఊట్ల దేవాచారి, శ్రీమతి బాసబోయిన పద్మ, పోషం, ఇజ్జగిరి రాజు, ఓదెలు, సంతోష్, రాజ్ కుమార్, అధికారులు, ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు.

# 18వ వార్డులో ఘనంగా గణనాథుని ఏడో రోజు ఉత్సవాలు

■ ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మన గణపతి యూత్ ఉత్సవాలు

నేటి తరం ప్రతినిధి జమ్మికుంట, సెప్టెంబర్ 21:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. కొత్తపెల్లిలో మన గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద సోమవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కూరపాటి సాయికృష్ణ––సౌజన్య దంపతుల సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణనాథునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం చిన్నారులు, యువతను ఆకట్టుకునేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం వద్ద భక్తులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సాయికృష్ణ––సౌజన్య మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు గణనాథుని నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో





నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చిన్నారులు, యువతలో భక్తిభావంతో పాటు మనోధైర్యం, సృజనాత్మకత పెంపొందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మన గణపతి యూత్ సభ్యులు, యువత, మహిళలు, చిన్నారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

నేటి తరం ప్రతినిధి

వేములవాడ



వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీ–2 అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ మాసం' ఉత్సవాలు ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య, సూపర్వైజర్ అంజమ్మ ఆదేశానుసారం సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ దాసారం శారద మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులతో కలిసి పోషకాహార ప్రాధాన్యతపై సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శారద మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఎదుగుతున్న పిల్లలకు సమతుల్య ఆహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు, తాజా పండ్లు ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. అపరిశుభ్ర వాతావరణం, జంక్ ఫుడ్ కారణంగా చిన్నారులు రక్తహీనత, పోషకాహార లోపం బారిన పడకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కులగణన కచ్చితంగా చేపట్టాలి

- జనాభా లెక్కల సేకరణలో ప్రత్యేక కాలమ్, క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలి
- బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- కులగణన, బీసీల హక్కుల కోసం పార్లమెంటులో పోరాడుతాం: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**నేటి తరం హైదరాబాద్, సెప్టెంబర్ 21**
దేశ వ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణనను కూడా కచ్చితంగా చేపట్టాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. కులగణన ద్వారా బీసీలు, బహుజనుల వాస్తవ జనాభా, సామాజిక--ఆర్థిక పరిస్థితులు స్పష్టమవుతాయని పేర్కొన్నారు. కులగణన కోసం జనాభా లెక్కల సేకరణలో ప్రత్యేక కాలమ్‌తో పాటు క్యూఆర్ కోడ్‌ను పొందుపరచాలని కోరారు. జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది బీసీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం తమ పార్టీ పార్లమెంటులోనూ, వెలుపలనూ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.



- బీసీలకు న్యాయం జరగాలంటే కులగణన అవసరం

దేశ జనాభాలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో వారికి తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని రవిచంద్ర పేర్కొన్నారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీ వర్గాలతో కలిపి బహుజనుల జనాభా అత్యధికంగా ఉందని ఆయన అన్నారు. జనాభా గణాంకాల ఆధారంగానే సామాజిక న్యాయానికి సంబంధించిన విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

- కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని రవిచంద్ర డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, బీసీల సంక్షేమానికి ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. చట్టసభల్లోనూ బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

- పార్లమెంటులోనూ పోరాటం

బీసీ రిజర్వేషన్ల పెంపుదల కోసం తాను పార్లమెంటులో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టిన విషయాన్ని రవిచంద్ర ప్రస్తావించారు. బీసీల హక్కులు, కులగణన అంశాలను పార్లమెంటు వేదికగా నిరంతరం లేవనెత్తుతామని తెలిపారు. కులగణన ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ జనాభా గణాంకాలు అందుబాటులోకి వస్తాయని, వాటి ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి విధానాలను రూపొందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫోరం చైర్మన్ బాలరాజ్ గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ముఖ్యం: ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్

**నేటి తరం హైదరాబాద్, సెప్టెంబర్ 21**



మహిళా సాధికారతతో పాటు వారి రక్షణకు సమాజం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ఎంతో ముఖ్యమని జైనాచార్యులు ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సోమవారం మహావీర్ స్వామి జైన శ్వేతాంబర్ సంఘ్ ఆధ్వర్యంలో 'భారతీయ నారీ: గౌరవం, భద్రత' సదస్సు జరిగింది.
?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య ధోరణుల ప్రభావంతో యువత ధర్మం, కుటుంబ వ్యవస్థలకు దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లవ్ జిహాద్, మత మార్పిడుల ముప్పు నుంచి మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వక్త కాజల్ హిందుస్తానీ మాట్లాడుతూ.. వీర నారీమణుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ తరఫున కాజల్ హిందుస్తానీకి 'ఆర్య నారీ గౌరవ్ సమ్మాన్' పురస్కారం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో జస్మత్ పటేల్, రిద్ధిష్ జాగీర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారిణి రహిమున్నిసా బేగం పరిస్థితి విషమం

- ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి గుడిమల్ల రవికుమార్ విజ్ఞప్తి

**నేటి తరం వరంగల్ సెప్టెంబర్ 21**





వరంగల్: తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నిసా బేగం అనారోగ్యంతో వరంగల్‌లోని ఏకశిల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలంగాణ ఉద్యమ కార్యకర్తల సంయుక్త సంస్థ చైర్మన్ గుడిమల్ల రవికుమార్ తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రహిమున్నిసా బేగం చేసిన పోరాటాన్ని గుర్తించి, ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రహిమున్నిసా బేగం చికిత్సకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపాలని గుడిమల్ల రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి ఆమెకు తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు, అర్హతకు అనుగుణంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

- చేనేత కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేసిన మహానేత



- టీ-పీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు

**నేటి తరం వరంగల్, సెప్టెంబర్ 21**
తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు చేనేత కార్మికుల సంక్షేమం, సహకార రంగం అభివృద్ధికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని టీ-పీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతిని పురస్కరించుకుని కొత్తవాడ గోపాలస్వామి గుడి జంక్షన్ వద్ద మట్టెవాడ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దువ్వల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నూలు దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చేనేత సంఘాల ఏర్పాటు, చేనేత కార్మికుల హక్కులు, ఉపాధి అవకాశాల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ విశేషంగా కృషి చేశారని తెలిపారు. సహకార చట్టం ద్వారా చేనేత కార్మికులను సంఘటితం చేసి, వారికి ఉపాధి కల్పించేందుకు ఆయన చేసిన కృషి చేనేత రంగ చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిందన్నారు. సామాజిక న్యాయం, ప్రజాసేవ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన మార్గంలో సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# తమ్ముడిని కత్తితో పొడిచి హత్య చేసిన అన్న అరెస్ట్

- 24 గంటల్లో కేసును ఛేదించిన గీసుగొండ పోలీసులు.. కత్తి, రక్తపు మరకలున్న దుస్తులు స్వాధీనం

**నేటి తరం వరంగల్, సెప్టెంబర్ 21**
తమ్ముడిని కత్తితో పొడిచి హత్య చేసిన అన్నను గీసుగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. గరీబ్‌నగర్‌లో ఈ నెల 19న జరిగిన హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం.. గరీబ్‌నగర్‌లోని ఓ అద్దె ఇంట్లో ఈ నెల 19న రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో ఎలుబాక ప్రసాద్(31) కత్తిపోట్లకు గురై మృతి చెందాడు. ప్రసాద్ ఛాతి, వీపు, భుజంపై తీవ్ర గాయాలు కనిపించాయి. మృతుడి తల్లి ఎలుబాక సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
దర్యాప్తులో మృతుడి అన్న ఎలుబాక ప్రవీణ్(33) హత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. తల్లి వద్ద తరచూ డబ్బులు అడిగే ప్రవీణ్‌ను ప్రసాద్ గతంలో పలుమార్లు మందలించడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఏర్పడినట్లు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో ప్రసాద్‌పై కక్ష పెంచుకున్న ప్రవీణ్.. తల్లి సంపాదించే డబ్బు తనకే దక్కాలనే ఉద్దేశంతో తమ్ముడిని హత్య చేయాలని




నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు.
వెల్డర్‌గా పనిచేసే ప్రవీణ్ తాను తయారు చేసుకున్న కత్తిని వెంట తీసుకుని ఈ నెల 19న రాత్రి గరీబ్‌నగర్‌లోని తల్లి, తమ్ముడు నివాసం ఉంటున్న ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో తల్లి నైట్ డ్యూటీకి వెళ్లడంతో ప్రసాద్ ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. కావాలనే ప్రసాద్‌తో గొడవకు దిగిన ప్రవీణ్.. కత్తితో అతడి వీపు, ఛాతి, భుజంపై పలుమార్లు పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో ప్రసాద్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు.
ఇరుగుపొరుగు వారు 108కు సమాచారం ఇవ్వగా, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రసాద్ మృతి చెందినట్లు నిర్ధారించారు. తమ్ముడిపై దాడి సమయంలో జరిగిన పెనుగులాటలో ప్రవీణ్ ఎడమ బొటనవేలుకు కూడా గాయమైంది. అనంతరం తన ఇంటికి వెళ్లి భార్యకు విషయం చెప్పిన ప్రవీణ్.. తిరిగి తల్లి వద్దకు వచ్చాడు. ప్రసాద్ మృతదేహం వద్ద తల్లి రోదిస్తుండగా, ఏడిస్తే తనను కూడా చంపుతానని బెదిరించి, తమ్ముడిని తానే హత్య చేసినట్లు చెప్పినట్లు పోలీసులు తెలిపారు.
గాయపడిన ప్రవీణ్ ఈ నెల 20న తెల్లవారుజామున 12.30 గంటల సమయంలో గీసుగొండలోని ఓ ఆర్ఎంపీ వైద్యుడిని సంప్రదించాడు. గాయానికి కారణం ఏమిటని వైద్యుడు ప్రశ్నించగా, తమ్ముడిని కత్తితో పొడిచే సమయంలో తన చేతికి గాయమైందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక చికిత్స అనంతరం పోలీసుల ఎదుట లొంగిపోవాలని వైద్యుడు సూచించినట్లు వెల్లడించారు.
ఈ క్రమంలో నిందితుడు తన ఇంటి వైపు వస్తున్నట్లు ఈ నెల 21న సమాచారం అందడంతో గీసుగొండ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించిన ప్రవీణ్ ఇచ్చిన సమాచారంతో అతడి ఇంటి సమీపంలోని పొదల్లో దాచిన హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలున్న దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్లూస్ టీమ్ సంఘటనా స్థలంలో శాస్త్రీయ ఆధారాలను సేకరించగా, స్వాధీనం చేసుకున్న వస్తువులకు ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించారు.
అనంతరం నిందితుడు ఎలుబాక ప్రవీణ్(33)ను రిమాండ్ నిమిత్తం న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. కేసును వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన గీసుగొండ ఇన్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఎస్ఐలు అనిల్ కుమార్, కుమార్,

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

- తెలంగాణ సామాజిక చైతన్యానికి ఆయన జీవితం స్ఫూర్తిదాయకం
- బీసీ భవన్‌లో ఘనంగా వర్ధంతి నివాళులు

**నేటి తరం రామంతపూర్ ప్రతినిధి మహేందర్, సెప్టెంబర్ 21**
ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు, న్యాయవాది, సామాజిక చైతన్యవాది కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని నేషనల్ బీసీ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్. కృష్ణయ్య అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని బీసీ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ జి. రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్. కృష్ణయ్య పాల్గొని బాపూజీ సేవలను స్మరించుకున్నారు.



స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడంతో పాటు తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం బాపూజీ తన జీవితాన్ని అంకితం చేశారని నాయకులు గుర్తుచేశారు. పదవులు, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన త్యాగం, నిబద్ధత తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని తెలిపారు.
కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీలం వెంకటేశ్, నిఖిల్ సాయి తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు.

## వానర సేన గణపతి మండపంలో ఘనంగా మహాగణపతి హోమం

- లోకకల్యాణార్థం 51 నారికేళ అష్టద్రవ్య హవనం
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**నేటి తరం హైదరాబాద్, సెప్టెంబర్ 21**
లోకకల్యాణం, సమాజ శాంతిని ఆకాంక్షిస్తూ బేగంబజార్ ఫీల్‌ఖానాలోని వానర సేన గణపతి మండపం వద్ద 'విశ్వ విజయ్ మిత్ర మండల్' ఆధ్వర్యంలో సహస్ర మోదక, 51 నారికేళ అష్టద్రవ్య మహాగణపతి హోమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. మండప నిర్వాహకులు సూరజ్ వ్యాస్, హనుమాన్ వ్యాస్, కమల్ పాండేల నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
వేద పండితులు, ప్రధాన పూజారి ప్రసాద్ భట్ శిష్యబృందం ఆధ్వర్యంలో గణపతి పూజ, కలశ స్థాపన, మహాభిషేకం, పుష్పాలంకరణ, 51 కొబ్బరికాయలు-అష్టద్రవ్యాలతో ప్రత్యేక హవనం, మహామంగళహారతి



వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, పవన్ పూజారి, మహావీర్ శర్మ తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివశంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.
అనంతరం ప్రధాన పూజారి ప్రసాద్ భట్, అతిథులు మాట్లాడుతూ.. మహాగణపతి హోమంలో పాల్గొనడం వల్ల



సర్వ విఘ్నాలు తొలగిపోయి, ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. వ్యాపార కేంద్రమైన బేగంబజార్‌లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ హోమాన్ని తిలకించేందుకు బేగంబజార్ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్

**నేటి తరం హనుమకొండ, సెప్టెంబర్ 21**
హంటర్ రోడ్‌లోని బీసీ హాస్టల్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి సోమవారం రోజున పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పులి



రజినీకాంత్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు నాణాల మహేందర్, కొడకండ్ల సదాంత్, భీమ్ రాజ్, పరవస్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'ది ప్యారడైజ్' సెన్సార్ పూర్తి.. రన్‌టైమ్ ఇదే.. 21 మార్పులు చేర్పులు..



శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నాని హీరోగా తెరకెక్కిన చిత్రం 'ది ప్యారడైజ్'. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా సెన్సార్ పనులు పూర్తయ్యాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్ ఇచ్చింది . ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ దర్శకుడు పోస్టర్ పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నాని దీనికి 'ఏ' సెన్సార్ వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. దీని వల్ల పిల్లలు, కుటుంబ ప్రేక్షకులు థియేటర్‌లకు రాలేని మాట వాస్తవమే అయినప్పటికీ.. త్వరలోనే తన నుంచి కుటుంబ కథా చిత్రాలు వస్తాయని చెప్పారు. ఒక నటుడిగా అన్ని రకాల జానర్లను ప్రయత్నించాలని నాని అన్నారు. ఇక ఈ సినిమా 2 గంటలా 54 నిమిషాల 4 సెకన్ల నిడివితో రానుంది. మొత్తం 21 మార్పులు చేర్పులను సీబీఎఫ్‌సీ సూచించింది. ఇందులో ఎక్కువగా వైలెన్స్‌కు సంబంధించిన సన్నివేశాలు ఉండటం గమనార్హం.ఇక్కడి నుంచి నా ప్రణాళిక అదే..: నాని సెప్టెంబర్ 24న విడుదల కానున్న ఈ సినిమాకు టికెట్స్ ధరలు పెంచుతూ హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖాగోయల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 23న ప్రత్యేక ప్రదర్శనకు కూడా అనుమతిచ్చిన హోంశాఖ.. స్పెషల్ ప్రీమియర్ ధరను రూ.500 (జీఎస్టీతో కలిపి)గా నిర్ణయించారు. సింగిల్ స్క్రీన్‌లో సెప్టెంబరు 24 నుంచి 27 వరకూ ప్రస్తుతం ఉన్న టికెట్ ధరకు అదనంగా రూ.48 (జీఎస్టీతో కలిపి); సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 3 వరకూ రూ.23 (జీఎస్టీతో కలిపి).. ఇక మల్టీప్లెక్స్‌లో వరుసగా అదే తేదీల్లో రూ.94, (జీఎస్టీతో కలిపి) రూ.45 (జీఎస్టీతో కలిపి) పెంచుకునేందుకు వెసులుబాటు ఇచ్చింది.

## సమాజంలో విడాకులు పెరగడానికి కారణమిదే: కాజల్ అగర్వాల్

మారుతున్న అనుబంధాలు, పెరుగుతోన్న విడాకుల కేసులపై సినీ నటి కాజల్ అగర్వాల్ స్పందించారు. మనుషుల మధ్య అనుబంధాలపై సోషల్ మీడియా ప్రభావం చూపుతోందని ఆమె అభిప్రాయపడ్డారు. ఫోన్‌ల కారణంగా దంపతుల మధ్య ప్రత్యక్ష సంభాషణలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెస్టరంట్లు, డిన్నర్ డేట్‌లకు వెళ్లినప్పుడు కూడా చాలా మంది.. ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా ఫోన్లకే పరిమితమవుతున్నారన్నారు. అర్థవంతమైన మాటలు, ఒకరికొకరు సమయం కేటాయించుకోవడం తగ్గిపోవడం వల్లే బంధాల్లో దూరాలు పెరుగుతున్నాయని అన్నారు."నేను, నా భర్త ఖాళీ సమయాన్ని చాలా గౌరవిస్తాం. ప్రతివారం క్రమం తప్పకుండా డిన్నర్‌కు వెళ్తాం. ఫోన్లను పక్కనపెట్టి ప్రశాంతంగా మాట్లాడుకుంటాం" అని కాజల్ చెప్పారు. సోషల్ మీడియా వ్యామోహం నుంచి బయటపడి భాగస్వామితో.. సమయాన్ని గడపడం అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఇక సినిమాల విషయానికొస్తే.. కాజల్ అగర్వాల్ ఇటీవల 'ది ఇండియా స్టోరీ'తో పలకరించారు. ప్రస్తుతం ఈ సినిమా జియోహాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.








## 'అవతార్'తో 'రాకా' పోలిక.. క్లారిటీ ఇచ్చిన అల్లు అర్జున్ మేనేజర్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ , కోలీవుడ్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'రాకా' . అంతర్జాతీయ స్టూడియోల భాగస్వామ్యంతో అత్యున్నత సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అయితే, ఈ సినిమాలోని విజువల్స్ హాలీవుడ్ సెన్సేషన్ మూవీ 'అవతార్'ను మించిపోతాయంటూ దర్శకుడు శివి చక్రవర్తి ఇటీవల ప్రశంసించారు. దీంతో ఈ పోలికలపై నెట్టింట చర్చ మొదలైంది. తాజాగా ఈ ప్రచారంపై అల్లు అర్జున్ మేనేజర్ శరత్ చంద్ర నాయుడు స్పందించారు."ప్రమోషన్స్‌లో మరీ హడావుడి చేయొద్దని, 'అవతార్' లాంటి గొప్ప చిత్రాలతో మన సినిమాను పోల్చడం వల్ల భవిష్యత్తులో నష్టం జరుగుతుందని ఓ అభిమాని సోషల్ మీడియా వేదికగా కోరారు. దీనికి బదులిచ్చిన శరత్.. "మీ సూచనకు ధన్యవాదాలు. 'గ్లోబల్ ట్రయంఫ్' అనే పదాన్ని ఓ ప్రత్యేక కారణంతోనే వాడాం. ఆ విషయం త్వరలోనే మీ అందరికీ తెలుస్తుంది. ఒక్క విషయం మాత్రం స్పష్టం చేస్తున్నాం.. 'రాకా' చిత్ర బృందం ఎప్పుడూ ఈ సినిమాను ఇతర గొప్ప సినిమాలతో పోల్చలేదు. కథపై మాకు పూర్తి నమ్మకం ఉంది. కంటెంటే మాట్లాడుతుంది" అని క్లారిటీ ఇచ్చారు.భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'రాకా'.. మూడు విభిన్న కాలాల నేపథ్యంలో సాగుతుందని సమాచారం. ఇందులో కొత్త రకం ప్రాణులు, వింత క్రూర జంతువులు కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ భామ దీపికా పదుకొణె నటిస్తున్నారు. అలాగే రష్మిక మందన్నా, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, ఐశ్వర్య లక్ష్మి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు.



## హీరోయిన్‌ల ప్రమోషన్ ఖర్చు.. తొలిరోజు వసూళ్ల కంటే ఎక్కువ: అమీషా పటేల్

ఇండస్ట్రీలో నటీనటుల సినిమా ప్రచార ఖర్చులపై నటి అమీషా పటేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే అమీషా తాజాగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఈ విషయాన్ని ప్రస్తావించారు. "చాలా మంది హీరోయిన్లు వారి స్థాయిని అంగీకరించలేరు. స్టార్‌డమ్‌పై భ్రమల్లో బతుకుతున్నారు. ప్రమోషన్ల సమయంలో నిర్మాతల ఖర్చుతో వారు చేసే హంగామా... ఆ సినిమా మొదటి రోజు బాక్సాఫీస్ కలెక్షన్ల కంటే ఎక్కువగా ఉంటుంది. వాళ్లు నిజజీవితంలోనూ అలానే విలాసవంతమైన జీవితాన్ని గడపాలని ఆశిస్తున్నా" అని అమీషా వ్యంగ్యంగా అన్నారు. అయితే ఆమె నేరుగా ఎవరి పేరును ప్రస్తావించలేదు.ఇక సినిమాల ఎంపిక గురించి మాట్లాడుతూ.. రొటీన్‌గా ఉండే సినిమాలు చేసుకుంటూ వెళ్లే బదులు.. ఒక్కసారైనా 'గదర్' లాంటి సినిమా చేసినా చాలన్నారు. బాక్సాఫీస్ వద్ద మళ్లీ అలాంటి మంచి సినిమాలు త్వరలోనే ప్రభంజనం సృష్టిస్తాయని తెలిపారు.

## సోదరి అంబిక, సోదరుడిపై నటి రాధ ఫిర్యాదు

ప్రముఖ సీనియర్ నటి రాధ తన సోదరి, నటి అంబిక పై సంచలన ఆరోపణలు చేశారు. తన గదిలో సంతకం చేసి ఉంచిన ఖాళీ చెక్కులను దొంగిలించి, సుమారు రూ.50 కోట్లను కాజేసేందుకు అంబిక, సోదరుడు మల్లికార్జున్ (అర్జున్) ప్రయత్నించారని ఆమె చెన్నై పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.చెన్నైలోని వలసరవాక్కంలో ఉన్న ఇంట్లో రాధ నివాసం ఉంటున్నారు. వ్యాపార, వ్యక్తిగత పనుల నిమిత్తం ఆమె తరచూ ఇతర నగరాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో వ్యాపార అవసరాలు, సిబ్బంది జీతాల కోసం ఐదారు సంతకం చేసిన ఖాళీ చెక్కులను తన గదిలో ఉంచారు. అదే ఇంట్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండే అంబికకు ఆ గదిలోకి వెళ్లే అవకాశం ఉంది. ఈ చనువుతోనే ఆమె అనుమతి లేకుండా గదిలోకి వెళ్లి ఆ చెక్కులను తీసుకున్నట్లు రాధ ఆరోపించారు.రాధకు చెందిన పోరూరులోని 'ఏఆర్ఎస్ గార్డెన్ స్టూడియో' పేరును ఈ ఏడాది జనవరిలో 'ఆర్.ఆర్. గార్డెన్'గా మార్చారు. దీంతో పాత చెక్కులు చెల్లవని, కొత్త చెక్ బుక్ వాడుతున్నట్లు ఆమె ఐడీబీఐ బ్యాంకుకు సమాచారం ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 17న అంబిక పేరు మీద ఐదు పాత చెక్కులు (రూ.11 లక్షలు, రూ.13.17 కోట్లు, రూ.27.73 కోట్లు, రూ.7 కోట్లు, రూ.1.79 కోట్లు.. మొత్తం రూ.50.8 కోట్లు) డ్రా చేసేందుకు వచ్చాయని రాధకు బ్యాంకు నుంచి ఈ-మెయిల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఆమె ఆ లావాదేవీలను నిలిపివేశారు.ఆ ఖాళీ చెక్కులపై పేర్లు, వివరాలన్నీ తన సోదరుడు అర్జున్ నింపాడని రాధ అనుమానం వ్యక్తం చేశారు. ఫెమా నిబంధనల ఉల్లంఘన కేసులో అర్జున్ భారీ జరిమానా చెల్లించాల్సి ఉందని, ఆ డబ్బు కోసమే ఇద్దరూ కలిసి ఇలా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారితో తనకు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని స్పష్టం చేశారు. అలాగే, తన గదిలోని బంగారం, వజ్రాభరణాలు, ఆస్తి పత్రాలను కూడా చూసుకోనివ్వకుండా వారు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తగిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.



RNI title code:TGTEL 26/A4521 Edited..Printed published and owned by BOMMA PRAVALLIKA and printed at RK PRINTERS HNo .1-7-210/2 Kamla Nagar khapra ECL opposite bus stop HYD 62 Medchal malkhajgiri Telangana and publisher at North Kamla towers flat No 402 North Kamla Nagar near registration office Kapra ECIL Hyderabad Medchal malkajgiri 500062 Telangana editor BOMMA AMARENDER Call 8074671575, email pravallika netha22101988@gmail.com